


**"ఓరే రామం! భాను నా చెల్లెలేగానీ దానికన్నా నువ్వే నాకు ఎక్కువరా! కొన్ని విషయాలని ఐనవాళ్ళతో పూర్తిగా పంచుకోలేము. స్నేహితుడితో అలా కాదు. నువ్వు ముందు స్నేహితుడివి. తర్వాతే బంధువ్వి. ఇందిర నా కోడలు.** పుట్టుకకు ముందే. కానీ మావాడి ప్రవర్తనే అంతుపట్టడం లేదు. ఆరేళ్ళకు ముందు వరకు తరచు మీ ఇంటికి వేంద్ర వస్తూ ఉండేవాడు. కానీ ఇప్పుడు ఏమైందో ఇందిరతో పెండ్లి గురించి వాడితో ప్రస్తావిస్తే 'ఆ పల్లెటూరి గబ్బిలాన్నా!' అన్నాడు. నొచ్చుకోకు ఆ మాట వాడిది. నాది కాదు. అది బి.యస్.సి. కంప్యూటర్ చేసిందిరా!" అన్నాను.

"మరి మేనరికం కదా!" అన్నాడు.

"ఆ టెస్టూ పూర్తిచేశానని అనురాగ్‌ని ఒప్పించడానికి ప్రయత్నం చేశాను రామం! వాడు ఇంకా అర్థం కావడం లేదురా! నాకు. కానీ ఎంతో ప్రయత్నంచేసి బ్రతిమాలితే అక్కడకు రావడానికి ఒప్పుకున్నాడు.

నువ్వు కాని భాను కాని ఏమి చేస్తారో నాకు తెలియదు. మరొక పది రోజుల్లో వాడు ఫారిన్ నుండి వస్తున్నాడు. మంచిరోజు చూసి మీ దగ్గరకు పంపిస్తాను. ఇందిర నా కోడలు కావాలి. వాడు కొంత నాగరికతను ఒంట పట్టించుకున్నాడేమో నని అనుమానంగా ఉంది. ఇందిరను కొంచెం మోడ్రన్‌గా ఉండ మనరా బాబూ!"

"ఇందిరా..."

తల్లి కేక విని చదువుతూన్న ఉత్తరాన్ని మడిచి తండ్రి డైరీలోకి తోసేసింది ఇందిర. చిరు చెమటలను పమిటతో తుడుచుకొని గది దాటబోతూ ఎదురుగా ఉన్న అద్దంలో తనను పరికించి చూసుకుంది.

"పల్లెటూరి గబ్బిలాయి..."

బయట వెన్నెల విరగబోస్తోంది. జామ చెట్టుమీద పడి చిట్లి నేల వెలుతురు మరక లైంది. కొమ్మల్ని ఆకుల్ని తప్పించుకొని వాటి మధ్య నుండి తాకి జాబిలి కిరణాలు కొంత ఉపశమనాన్ని కలుగజేస్తున్నాయి. ఆ వెండి వెన్నెలను చూస్తూ కూర్చుంది.

"అనురాగ్ వస్తున్నాడన్నమాట. తను

ఇన్నాళ్ళూ మరచిపోయిందా! ఎందుకో గాయం కెలికినట్లయింది. మామయ్య అన్నట్లు ఆరు సంవత్సరాలకు పూర్వం తరచు శెలవలు దొరికినా ఇక్కడకు పరిగెత్తుకొచ్చేవాడు. ఆ తర్వాతనే.. ఆ గాయం.. తర్వాత వేంద్ర రావడం మానేశాడు" తన చిత్రాన్ని పూర్తిగా జ్ఞాపకాల వెనక్కి తోసేశాడు.

* * *

"ఇందిరకన్నా నువ్వే బాగుంటావత్తయ్యా!" భానుమతితో అనురాగ్ ఇందిరను వెక్కిరిస్తూ అన్నాడు.

"దాన్ని ఉడికించడానికి కాకపోతే.. అది నా పోలికే కదరా!" కాఫీ ఇస్తూ అంది.

"మరి రంగు" కాఫీ గ్లాసును సిప్ చేస్తూ ప్రక్కనే పుస్తకాలు సర్దుకుంటూన్న ఇందిర ముఖంలోకి చూశాడు.

"ఏమి దానికేం. కాకుంటే ఓ ఛాయ తక్కువ. కానీ నీకు తెలియదేమో ఆ ఛాయ బాగుంటుందిరా" అంది గ్యాస్ ఆఫ్ చేస్తూ.

"అదేం కాదులే అత్తా. అదో పెద్ద కోతి. నిన్ను చూడటానికొస్తూ ప్రతిసారీ ఈ కోతిని చూడటం తప్పటంలా"

ఇందిర ఉడుక్కొని విస్తృతంగా పెరిగి చేతికి అందిన అనురాగ్ జుట్టు పీకి పరుగెత్తింది.

"ఏయ్ ఇందిరా క్రాపు అంతా పాడుచేసి అలా పరుగెడతావేమిటి?" అనురాగ్‌కి అందాలని కావాలని పరుగు వేగం తగ్గించింది.

"అది సరే.. ఇలా అల్లరి చేయడమేనా? బాగా చదువుకోవడం ఏమైనా ఉందా?"

"ఊహూ..అయినా ఎందుకు చదువుకోవడం?"

"నా కోసం"

"మామూలు చదువు చాలు"

"అదేమిటి పట్నంలో చాలామంది పెద్దపెద్ద చదువులు చదివి ఇంజనీర్లు, డాక్టర్లు అవుతున్నారు"

"అయితే"

"అవు. అప్పుడు చెబుతా!"

"పెళ్ళిచేస్కుకుని వంట చేసుకుని బతకాల్సిందే కదా! మా అమ్మ ఏమిటి బి.యస్సీ. మేథమెటిక్స్ ... ఇప్పుడు ఏం చేస్తోంది. పల్లెటూర్లో కూర్చుని ఇంటి పని వంట పని చూసుకుంటోంది."

"అయితే నువ్వు ఓ పల్లెటూరి బైతును చేసుకో.. చేసుకుని ఎంచక్కా వ్యవసాయం చేసుకో"

"నాకేం అవసరం.. నేను మా బావను చేసుకుంటాను"

"వాడెవడు?"

"అనురాగ్ అని ఓ వెర్రివెంగళప్ప"

ఆ మాటలు వింటుంటే ఇందిరపట్ల అమృతప్రాయమైన అద్భుత భావనేదో కదలాడుతోంది అతనిలో..

అందాలభరిణి లాంటి అపరంజి బొమ్మ.. అనురాగ వర్షాన్ని కురిపిస్తోంది.

"ముచ్చటగొలిపే మీసకట్టు. అందమైన క్రాపు.. యూ ఆర్ వెరీ హాండ్‌సమ్" పైకి అందామని ఉంది కానీ అమెలో తెలియని సిగ్గుతెరలు కమ్ముకున్నాయి.

నిండైన అవయవ సంపద, దొండపండు లాంటి పెదాలు, ఒంటికి అతుక్కుపోయిన డ్రస్సు, ఇంటర్ ఫస్టియర్ చదువుతూన్న ఇందిర మంచు పూవులా కనబడుతోందతనికి.

"వర్షం పడేలా ఉంది. ఇంక ఈత ఆపి ఒడ్డుకు వచ్చేయి బావా!" గోస్తనీ గట్టున కూర్చుని జలచరాల్లా నదిలో నీటితో సమంగా నర్తిస్తూన్న అనురాగ్‌ను పిలిచింది, గుండెలో గూడు కట్టుకున్న అనురాగంతో.

వటవృక్షం క్రిందకు వెళ్ళారు. వర్షంతో చీకటి కమ్ముకుంది. ఆ క్షణాన అక్కడ నం సంచారం కానరావడం లేదు. పెరుగుతున్న వర్షాన్ని చెట్టు ఆపలేకపోతోంది. వారిద్దరూ తడుస్తున్నారు. ఉన్నంతలో వర్షం ఓ మాదిరి తక్కువగా ఉన్నచోటికి వెళ్ళి ఒదిగిపోయారు.

ఉలిక్కిపడింది ఇందిర. తన నడుమును చుట్టుకుంటూన్న అనురాగ్ చేతిని చూసి ఇబ్బందిగా కదిలి అతని చేతిని విదుల్చుకుంది.



బావకేసి చూసింది.

అతని కళ్ళు ఎందుకో వింతగా తోస్తున్నాయి.

అతని అదురుతూన్న పెదవుల వంక సడన్‌గా చూసింది. అనురాగ్ తమకంతో ఇందిరను చుట్టేసుకున్నాడు. విదుల్చుకుంది.

అతని చేతులు బలాన్ని పోసుకుంటున్నాయి. పెదిమలతో ఆమె మెడ ఒంపుల్ని తడుముతున్నాడు.

చేతులు మెడనుండి కిందకు...

"నాకు భయంగా ఉంది బావా!" విదుల్చుకుంది.

అతని చేతులు విడివడలా. మరింత గట్టిగా వాటేసుకున్నాడు. ఆ తమకంలో చేతులు ఆమె మెడనుండి జారి.. జారి.. చాచి చెంపమీద కొట్టింది ఇందిర.

ఉద్వేగంతో వర్షం పెరుగుతున్నా లెక్క చేయక పరుగుతీసింది.

* * *


ఉలిక్కిపడింది ఇందిర ముఖం మీద నీళ్ళు పడగానే.

"ఏమిటమ్మా అంత ఆలోచనలు" అంటూ శశికళ వెన్నెల నుండి చెట్టు కిందకు వచ్చింది.

"నువ్వా! ఎంతసేపైంది వచ్చి?" కంగారును అనచుకుంటూ అంది.

## ఎవరు చెప్పారమ్మా?!

*'ది రైజింగ్' సినిమాలో ముందుగా అనుకున్న ఐశ్వర్యారాయ్‌ని తొలగించి, అమీషాపటేల్‌ని ఎన్నుకున్న విషయం తెలిసిందే. ఐశ్వర్యారాయ్‌ని తీసేసిన కారణం ఏదైనా 'అమీషా పటేలే ఐశ్వర్యారాయ్‌ని తీసేయించిందన్న' పుకారు వినిపిస్తోంది. కానీ అమీషా పటేల్ మాత్రం "నేను తీసేయమనగానే అమీర్ తీసేయడానికి ఆయనేమైనా చిన్న పిల్లాడా చెప్పండి! అయినా నేనూ, ఐషూ బాగానే వున్నాం. ఇలాంటి పుకార్లన్నీ మీకెవరు చెప్పారమ్మా?" అంటూ రాగాలు తీసింది. అయినా వాళ్ళు వాళ్ళు బాగానే ఉంటే మనకు మాత్రం ఎందుకు?*



## రవి బింబంపై శుక్రవిహారం

అందానికి, ఐశ్వర్యానికి అధిపతిగా పూజించే అందమైనది శుక్రగ్రహం. 21 వ శతాబ్దంలో వినీలతలంలో వింతైన శోభను కూర్చుతూ సూర్యుని ముందు కుప్పిగంతులతో జూన్ 8 న మానవాళికి నేత్రానందం కూర్చింది..

సూర్యమండలంలోని గ్రహాలలో ముఖ్యమైనదిగా పేర్కొనబడే శుక్రగ్రహం సూర్యునికి 107.52 మిలియన్ల కి.మీ. దూరంలో వుంటూ, సూర్యుని చుట్టూ నిర్ణీత కక్ష్యలో పరిభ్రమిస్తున్నది. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి 225 రోజులు పడుతుంది. దీనిని శుక్ర సంవత్సరంగా చెబుతారు శాస్త్రజ్ఞులు. దీని చుట్టు కొలత 12032 కి.మీ. ఇది భూమికన్నా రెట్టింపు బరువు వుంటుంది. విపరీతమైన వేడి, సల్ఫ్యూరికామ్లపు మేఘాలతో కప్పబడి ఉంటుంది.

మన జ్యోతిష్కులు శుక్రగ్రహం, అందానికి ఐశ్వర్యానికి సంకేతంగా చెబుతారు. శుక్రదశ యోగిస్తే అంతా ఐశ్వర్యమే అంటారు.

జూన్ 8 న శుక్రుడు అనంతమైన సూర్యబింబం ముందుగా సాగుతూ, అందమైన పుట్టుమచ్చలా అలా అలా జరుగుతూ, మానవాళి నేత్రాలకు కనువిందు కూర్చాడు. 1882 లో ఇలాంటి దృశ్యం కనిపించింది. తిరిగి 2004 జూన్ 8 న ఈ అద్భుత దృశ్యం వీక్షించగలిగారు మానవులు. తిరిగి ఇలాంటి అపురూప దృశ్యం 2012 లో సాధ్యమవుతుందంటున్నారు ఖగోళ శాస్త్రవేత్తలు.

**– గాయత్రి**

---

"నీ రాజకుమారుడి రాకకు ముందే" అంటూ వచ్చి ప్రక్కన కూర్చుంది శశికళ.

ఆమెతో మాట్లాడుతూ ఉన్నా ఇందిర ఆలోచనలు ఎక్కడో ఉన్నాయి.

ఇంట్లో ఫోన్ రింగు అవుతూ ఉంది. భానుమతి ఫోన్ తీసుకుంది. 'ఎవరమ్మా?' చదువుతున్న సి.లాంగ్వేజ్ బుక్ నుంచి అడిగింది ఇందిర.

"ఎవరో మరి.. విచిత్రంగా ఉంది. మూడు నాలుగుసార్లు రింగ్ అయింది. ఎత్తి హలో అనగానే పెట్టేస్తున్నారు. నిన్న మీ నాన్న కూడా అలాగే!"

"లోకలా?"

"కాదు"

"ఇందిర ఎవరు" కాలేజీకి వచ్చి తన ఎడ్రస్ ఎంక్వైరీ చేస్తూన్న పోస్ట్‌మేన్ వైపు విచిత్రంగా చూసింది. తనకు ఉత్తరమేమిటి. మౌనంగా తీసుకుని పుస్తకంలో పెట్టుకొంది. పరిచయమైన దస్తూరియే.

'ఎక్కడి నుంచే" శశికళ అడిగింది నవ్వుతూ.

ఇందిర ఏదో పేరు గొణిగింది.

క్లాస్ టీచరు రావడంతో ఆమె మళ్ళీ అడగలేదు.

దస్తూరి అనురాగ్‌దే.. అవును అనురాగ్‌దే.

"ఇందిరా ఇది సిగ్గుతో రాస్తున్నాను. ఆ గాయం చాలా రోజులు మాసిపోదు. అందుకే ఆ తరువాత నిన్ను చూడలేకపోయాను. మాట్లాడలేకపోయాను. ఎవరో ఒక తుంటరి వెధవ అత్తకూతుర్ని చూడటానికి వెళుతున్నాను అంటే ఆ గాయానికి రూపకల్పన చేశాడు. ఈ 'సారీ'ని ఫోన్లోనే చెప్పాలని ప్రయత్నం చేశాను. ప్రతి పర్యాయం మామయ్యా, అత్తయ్యా తీసేవారు. అందుకే ఈ ఉత్తరం రాస్తున్నాను. మళ్ళీ.. మళ్ళీ సిగ్గుపడుతూ "అనురాగ్".

"అప్పుడే కాబోయే పెళ్ళానికి ఉత్తరాలు రాసే స్థాయికి ఎదిగాడే అనురాగ్. అవును ఇలా రాస్తాడేంటి ఉత్తరం. తానిచ్చిన ఉత్తరాన్ని చదివి తల్లి విషయం వివరించి చెబుతూన్న నాన్న మాటలు వినగానే రెండు అడుగులు వెనక్కి వేసి గోడకు ఆనుకుంది. ఆ సంఘటన జరిగిన మరునాడే అనురాగ్ వెళ్ళిపోయాడు. ఆ రాత్రి మాటలు లేవు. మరునాడు ఉదయమంతా ముభావం. వెళ్ళిపోయాడు, ఏమీ చెప్పకుండానే. తనకేసి చూడకుండానే. ఇప్పుడీ ఉత్తరం.

"ఇందిరా! ఆ గాయాన్ని నేను చేయకుండా ఉండవలసింది. ఇప్పుడు మనసు నొచ్చుకుని క్షమార్పణ చెప్పడం వలన ప్రయోజనం ఉంటుందా?"

"నేను వెళతాను తల్లీ. నువ్వీరోజు ఈ లోకంలో లేవు" శశికళ లేచింది. తనూ యాంత్రికంగా ఆమెతో నడిచింది. ఆ రాత్రి కూడా ఇందిరకు అనురాగ్ ఆలోచనలు వదలలేదు. తనకు తెలుసు తమ ఇద్దర్నీ భార్యాభర్తలు చేస్తారని. అతనంటే తనకు అసహ్యామైనా చేస్తారు. తన మనసే తనకింకా అర్థం కాలేదు! ఆ సంఘటన తదుపరి చాలా రోజులు బావ అంటే ఏహ్యాభావం కదలాడింది ఆమెలో.

"ఏంటీ భానుమతీ! ఇంతకు ముందు మీ మేనల్లుడు తరచుగా వచ్చేవాడు ఇప్పుడు రావట్లేదు?" పక్కింటి మీనాక్షి కందిపప్పు ఎరువు ఇవ్వమని వచ్చి అడిగింది.

"ఆ మన పల్లెటూర్లు వాళ్ళకేమి నచ్చుతాయే. అప్పుడంటే చిన్నపిల్లాడు" అంది మీనాక్షితో వచ్చిన పంకజం.

"అంటే ఇందిరను చేసుకోరా మీ అన్నయ్య వాళ్ళు" మీనాక్షి మాటలకి నవ్వు వచ్చింది భానుమతికి.

"మా అన్నయ్య సంగతేమోగాని ఒదినా అనురాగ్ ఇందిరను ఒదిలి ఉండలేడు" పప్పు నింపిన పళ్ళాన్ని ఇస్తూ అంది.

డైనింగ్ రూంలో టీ.వీ. చూస్తూన్న ఇందిరకు ఈ మాటలన్నీ వినిపిస్తూనే ఉన్నాయి.

"అది ఉయ్యాలలో ఉన్నప్పుడే నీ పెళ్ళాం ఏడుస్తోంది పోయి ఊపి రారా! అంటే సిగ్గుపడే వాడు. కానీ ఎవరూ లేనప్పుడు ఊయల ఊపటం.. దానిని తదేకంగా చూడటం.."

"ఆ అవన్నీ ఎప్పుడో చిన్ననాటి ముచ్చట్లు. ఎదిగిన పిల్లలకి ఇవన్నీ గుర్తుంటాయా? అందులో ఏదో ఫారిన్ కూడా పోయాడంటివి. మన ఇందిర నచ్చుతుందంటావా?"

"నువ్వు ఎన్నయినా చెప్పు ఒదినా! అనురాగ్ ఇందిరను ఒదిలి ఉండడు. వాడు ఆయనకు మేనల్లుడు.. నాకు అల్లుడు.."

"నిజంగానా?" ఒకింత విముఖతతో టీ.వీ. కట్టేస్తూ అనుకొంది ఇందిర.

"దాన్ని కాస్త అధునాతనంగా ఉండమనరా!" మామయ్య మాటలు గుర్తుకు వచ్చాయి ఆమెకు. "తాను ఎవరికోసమో అధునాతనం గాను, మరో రూపంతోను వుండదు. తను తానుగానే మిగులుతుంది." అనుకున్న ఆమె మనసు కొంత కుదుటపడింది.

ఫారిన్ నుండి వేంద్ర వచ్చిన అనురాగ్ మామయ్యకు, అత్తయ్యకూ పేరు పేరుగా తెచ్చి గిఫ్ట్స్ ఇచ్చాడు.

"బాగుందిరా దానికి ఏమీ తేలేదా?" తీసుకుంటూ అంది.

"నిజం చెప్పాలంటే అత్తయ్యా అసలు తను గుర్తే లేదు. సమ్ హౌ ఐ మిస్డ్"

"బాగున్నావా ఇందిరా?"

"బావున్నాను"

అనురాగ్ రావడానికి ముందు తల్లి, తండ్రి చాలా పోరాడారు, ఇందిరను కొంత అధునాతనంగా మెలగమని.. కానీ ఇందిర ఒప్పుకోలేదు. తను తానుగానే ఉంది.

"చాలా మారిపోయావ్" అన్నాడు టై సరి చేసుకుంటూ.

"ఊరు చూద్దామా.. ఊరి చూసి వస్తాను అత్తయ్యా!"

"ఇందిర కూడ వస్తుందేమో" లేవబోతూన్న అనురాగ్‌తో అంది భానుమతి. సాయంత్రం చేల నుండి పైరుగాలి వీస్తోంది. ప్రకృతి ఒడిలో పరశిస్తున్న పల్లె. వేంద్ర పేరు వినగానే అతని నరాలను సప్తస్వరాలు పలుకరించాయి. చిన్నప్పుడు ఆ ఊరు చాలాసార్లు వెళ్ళేవాడు.

వేణుగోపాలస్వామి, రామలింగేశ్వరస్వామి దేవాలయాలు.. వాటిని ఆనుకొని విరబూసిన

"సరే ఇందూ! వేణుగోపాలస్వామి గుడిలో పూజారి వెంకటాచార్యులుగారు ఎలా ఉన్నారు? ధనుర్మాసానికి పులిహోర, దద్దోజనం పెడుతున్నారా?"

"......."

"గోస్తనదిలో నాతో ఈత పందెం వేసి ఎప్పుడూ ఓడిపోతుంటాడు... గజ ఈతగాడు... గిరిజాల జుట్టు గోపన్న బాగున్నాడా?"

"ఆచార్యులుగారు స్వామిలో ఐక్యమై పోయారు. గోపన్న ఈతలోనే చనిపోయాడు"

## కథలు రాయాలని వుందా?

**నూతన కథారచయిత(త్రు)లకు చక్కని అవకాశం. రచయితగా మీ ప్రతిభా పాటవాన్ని పెంపొందించుకోండి.**

**ఉత్తమ కథకు రూ. 250/- బహుమతి.**

క్రింద ఇచ్చిన అంశం ఆధారంగా, రెండు లేదా మూడు అరఠావులకు (ఒకవైపున) మించకుండా చక్కని కథను రాసి పంపించండి. కథ ఎటువంటి పరిస్థితులలోనూ మూడు అరఠావులకు మించరాదు. కథ స్వయంగా ఊహించి రాయాలి. లేదా ఏదైనా వార్తాపత్రికలోని 'వార్త' ఆధారంగా కూడా కథను అల్లవచ్చు.

ఇంతకుముందు ప్రచురించిన కథలను అనుకరించడం, కాపీ కొట్టడం చేయకూడదు. కథతోపాటు రచన నా స్వంతమేనన్న హామీ పత్రం జతపర్చాలి.

మీరు రాసే కథ మొదటిపేజీ లేదా చివరిపేజీ వెనక మీ పూర్తి చిరునామా (పోస్టల్ అడ్రస్) రాయడం మరవరాదు.

సెలక్టుకాని రచనలు తిప్పి పంపడం జరగదు. ఈ పత్రిక విడుదలయిన వారంలోగా కథ మాకు అందేలా పంపాలి.

మాకు వచ్చిన కథల్లో వారానికి ఒక ఉత్తమకథను ఎన్నిక చేసి ప్రియదత్త వారపత్రికలో ప్రచురిస్తాము.

ఈ ప్రచురించిన కథకు రూ. 250/- పారితోషికంగా

**ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు, స్వర్ణకంకణ గ్రహీత, వృక్షమిత్ర, గృహసంస్కర్త**

**శ్రీ గౌరు తిరుపతిరెడ్డిగారు ఎం.ఓ.ద్వారా రచయితకు అందజేస్తారు.**

వారం వారం ఇటువంటి రచన ఒకటి ప్రచురించడం జరుగుతుంది. మీ కథను 'అభ్యుదయం' శీర్షికకు ఎడిటర్ ప్రియదత్త సచిత్రవారపత్రిక, 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నై - 600 004 చిరునామాకు పంపాలి. కవరుమీద 'అభ్యుదయం శీర్షిక'కు అని రాయడం మరవకండి.

\- ఎడిటర్

**'బ్రతుకు బుగ్గిచేసిన సారా'** అన్న అంశం ప్రాతిపదికగా రచన చేయాలి.

"అవును పల్లెటూరు కదా! మంచి నెయ్యి, మంచి పెరుగు, మంచి గాలి ఒకింత లావు.. కొద్దిగా పొడువు అయ్యానంతే. అయినా నువ్వు.. మీరు మారారుగా" అంది శూన్యంలోకి చూస్తూ.

"మీరు కాదు.. నువ్వునే ఉంచేయ్! సరే నువ్వు ఈ పల్లెటూర్లోనే ఉంటావా?"

"మీ పట్నంకన్నా మా పల్లెటూరు ఏం తీసిపోయింది. మీ ఇంట్లో కలర్ టీ.వీ. ఉంది, ఫ్రిజ్ ఉంది.. ఎయిర్ కండిషనర్ ఉంది. అవన్నీ మాకు ఉన్నాయ్. ఏం గొప్పమ్మా మీకు?"

పారిజాతపు చెట్లు, బస్టాండు. కొంచెం దగ్గరగా తాతయ్య కట్టించిన గ్రంథాలయం.

గ్రంథాలయం చుట్టూ కాడమల్లిచెట్లు నిండుగా పూసి, సిగలో సిరిమల్లెలు సింగారించుకున్న పల్లెపడుచు ఇందిరలా ఉన్నాయి.

గాలి తెరలకు ఆనందంగా ఊగుతూన్న పొడవాటి కొమ్మలు ఇందిర కట్టిన పట్టు పరికిణిలా ఉంది. గోధారలతో పునీతమైన గోస్తనది.. దాని ఎదురు రావిచెట్టు ఇందిర అంతరంగానికి ప్రత్యక్ష సాక్షిగా అనిపిస్తోంది అనురాగ్‌కి.


ఇందిర మాటలకు చలించిపోయాడు.

"నాకెందుకో ఈత కొట్టాలనుంది ఇందిరా!" గోస్తనదిని చూస్తూ అడిగాడు.

"వద్దు బావా! చాలా లోతు. పూడిక తీశారు. అందులోనూ అసుర సంధ్య. పైన మబ్బుగా ఉంది, ఇంటికి వెళ్దాం"

"ఊహూ! ఇలా పల్లెటూరికి వచ్చినప్పుడు తప్పితే ఈ అవకాశాలు రావు. ఐ ఎంజాయ్ స్విమ్మింగ్"

కుడిచేతిలో గడ్డాన్ని ఉంచుకొని గట్టున కూర్చున్న ఇందిర ఈతను ఎంజాయ్ చేస్తూన్న



## కాస్సిని హ్యూజెన్స్ అంతరిక్ష పరిశోధన

**శనిగ్రహం:** శని మన సూర్య మండలంలో ఒక అపురూపమయిన మణిగా పరిగణింపబడుతోంది. కొన్ని శతాబ్దాలుగా మన శాస్త్రవేత్తలు దీని రహస్యాలు ఛేదించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ రహస్యాలు తెలిసిననాడు మనం గొప్ప శాస్త్రీయ విజయం సాధించినట్లు చెప్పుకోవచ్చు.

శని చుట్టూ తిరిగే చంద్రుడు, టైటాన్ వంటివి కూడా శని అంత నిగూఢమైనవి. ఈ గ్రహాల ఉనికిని మన శాస్త్రవేత్తలు తెలుసుకోగలిగితే మనం మన ఉనికిని తెలుసుకోగలుగుతాం.

కాస్సిని హ్యూజెన్ అంతరిక్ష నౌక ద్వారా అమెరికా (నాసా) మరియు 17 యూరోపియన్ దేశాలు కలిసి శనిగ్రహం మీద ప్రయోగాలు ప్రారంభించాయి. 4 సంవత్సరాలు తీసుకునే యీ ప్రయోగాలకి 2 బిలియన్ బ్రిటిష్ పౌండ్లు ఖర్చు అవుతోంది. ఇంతవరకూ కాస్సిని 3 బిలియన్ కిలోమీటర్లు పయనించి వీనస్, జూపిటర్, భూమి చుట్టూ రెండు ప్రదక్షిణాలు చేసింది. డిసెంబరు 23 న, హ్యూజెన్స్‌ని తన కెమేరాలతో బాటు పారాచూట్స్ సహాయంతో శనిగ్రహం మీదికి 2005 జనవరి 14 నాటికి దింపటానికి సన్నాహాలు జరుగుతున్నాయి. హ్యూజెన్స్ పంపే 300,000 ఫోటోల ద్వారా, అనేక రేడియో సమాచారాల ద్వారా శాస్త్రవేత్తలు శనిగ్రహం, దాని చుట్టూ వుండే పొరలాంటి వలయాలు, టైటాన్ చంద్రుల రహస్యాలు మరెన్నో విషయాలు లభ్యమవుతాయి.

**- వి.కె. మోహన్**

అనురాగ్ వంక కన్నార్పకుండా చూస్తూండి పోయింది.

మీద తుప్పర పడగానే ఆకాశంవైపు చూసింది. మబ్బులు కమ్ముతున్నాయ్.

"వర్షం వచ్చేలా ఉంది బావా వచ్చేయ్"

అనురాగ్ తడి డ్రాయర్ మీదే గుడ్డ వేసుకున్నాడు.

జేబురుమాలతో తల తుడుచుకున్నాడు. చుట్టూ చెట్లు బాట ఒంటరిగా.. తుప్పర కొంచెం పెరిగింది. చెట్టు నీడకు చేరారిద్దరూ.

"లిప్‌స్టిక్ అలవాటు చేసుకున్నావా?"

"లేదే అలా అడిగావే?"

"మరీ అంత ఎర్రగా.. పెదిమలను వేలితో తాకి, అర్థం కావటంలా.. ఇలా తెలుస్తుందను కుంటాను" అని అనురాగ్ ఇందిరకు దగ్గరగా జరిగి పెదిమలను పెదిమలతో అద్దబోయాడు.

"ప్లీజ్ బావా.. " ఇందిర మనసు తిరిగి అరు సంవత్సరాల వెనక్కి పరుగెడుతోంది. "సమ్‌థింగ్.. ఆర్ సేమ్‌థింగ్ ఈజ్ గోయింగ్ టు హేపెన్"

"ఏయ్ ఏమిటీ ఆలోచన?" ఉలిక్కిపడి అనురాగ్ కేసి చూసింది. "తుప్పర తగ్గింది. తొందరగా వెళ్దాం పద"

"అమ్మగారు, అయ్యగారు పనిమీద కారు తీసుకొని కారంపూడి పోయారు. ఒక గంటలో వచ్చేస్తానన్నారమ్మా" తాళాలు ఇస్తూ పలికాడు పనిచేసే పాటియ్య.

ఇంటి తాళం తీసింది ఇందిర.

మనసు ఎందుకో ఉద్విగ్నంగా మారి పోయింది. "అమ్మా నాన్నలు గంటదాకా రారా. అప్పటివరకు బావతో ఒంటరిగా"

"కాసిని వేడినీళ్ళు పెట్టి ఇవ్వు ఇందిరా స్నానం చేస్తాను" బూట్లు లేసులు విప్పుకుంటూ పలికాడు అనురాగ్.

టీ.వీ.లో కదులుతూన్న బొమ్మలు ఇందిర బుర్రలోకెక్కడం లేదు. అద్దం మీద బయట తుప్పర కనిపిస్తూ ఉంది. బయట చల్లగా ఉంది. గదిలో పైన ఫ్యాన్ తిరుగుతూ ఉంది. కానీ ఇందిర ముఖం మీద చిరుచెమటలు.

"ఓహ్ టేస్టిలీ డెకరేటెడ్.. నీ రూమే కదా?" లోపలికి వస్తూ పలికాడు అనురాగ్. ఓణీతో చెమటలు అద్దుకుంటూ మంచం మీద నుండి లేచి "రా బావా" అంది ఇందిర.

గదినంతా కలయజూస్తూ చూపుల్ని ఆమె మీదకు మరల్చాడు. కనురెప్పలు నిలిపాడు.

కుడిచేతిని ఆమె నడుం చుట్టూ వేసి దగ్గరకు లాక్కున్నాడు. ఎడం చేతిని మెడ కిందుగా వేసి తలను బలంగా పట్టుకున్నాడు.

"ప్లీజ్ బావా" అంది కానీ ఆ మాటల్లో అరు సంవత్సరాల క్రితంలా ప్రతిఘటనా లేదు.. చెంపదెబ్బలూ లేవు.

అదురుతున్న అతని పెదవుల్ని తప్పించు కొందుకు మోము పక్కకు తిప్పింది. పెదిమలు బుగ్గకు తాకి నిలిచిపోయాయి. రక్తం చెంపల లోకి తీసుకొచ్చింది. తనను అలుముకున్న అతని శరీరం ఉద్రేక స్థితిని తెలియజేస్తోంది. అది ఎందుకో బాగానే ఉన్నట్లు ఫీలయింది. చేతులతో అతన్ని ఎక్కడెక్కడో తాకి తనలో యిముడ్చుకోవాలన్నంత ఉద్రేకంగాను ఉంది ఆమెకు.

"ఇందూ" అతని శరీరంలో వేడి గొంతులో లేదు. నిగ్రహంగా ఉంది. వేడిని అదుముతున్న ధోరణీ ఉంది.

"ఐ లవ్ యూ" అన్నాడు.

నుదుటిపై ముద్దు పెట్టుకొని "ఒకప్పుడు ఒక పొరపాటు చేశాను. మరో పొరపాటు చేసి నిన్ను పోగొట్టుకోలేను. ఆ రోజు మనిద్దరం అన్ మెచ్యూర్డం. రేపో మాపో ఒకటి కాబోతు న్నాం అది తెలిసి..."

"నిజమే బావా! ఆ రోజు నాకు తెలియక అసహనంగా, ఇబ్బందిగా ఫీలై నిన్ను నొప్పిం చాను. ఈ రోజు తెలిసే కాదంటున్నాను"

"నా శరీరం నీ దగ్గరే విప్పారేది. ఎంతో మందితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయ్. అదీ విదేశాలకు వెళ్ళిన తరువాత. యు నో కిస్ ఈజ్ ఎ కామన్ థింగ్ దేర్. నా మనసుగానీ, శరీరంగానీ ఎక్కడా ఎప్పుడూ సాధారణ స్థితిని మించిపోలా. కానీ నాకిప్పుడే తెలిసింది. నీ ఆలోచనలతోనే.. నీతోనే నా రక్తానికి వేగమెక్కువని"

"అందుకేగామోను, బహుమతి తేక చిన్నబుచ్చావ్?"

ఇందిర ముఖాన్ని రెండు చేతుల్లోకి తీసుకొని "ఎందుకనుకున్నావ్ బహుమతి తేలే దని ఐ మైసెల్ఫ్ ఒన్ టు యు".

"ఆ అవకాశాన్ని ఒదులుకోదల్చుకోలేదు అనురాగ్" అంటూ ఆనందంగా అతని మోహాన్ని దగ్గరగా తీసుకొని, తన పెదాలతో అతని పెదిమల మీద అధర సంపర్కం చేసి అల్లుకుపోయింది మల్లెతీగలా. ❋